
# కథావేదిక

**మంచి కథల్ని మళ్లీ మళ్లీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"చదువుకున్నవాళ్లంతా ఇలాగే జీవితం సాగిస్తున్నారా? నాకు తెలీక అడుగుతాను... మడిగట్టుక్కూర్చుంటే పొట్ట నిండుతుందా? లంచం తీసుకోకూడదు. ఎందుకంటే అది నేరం కాబట్టి. నిజాయితీగా బ్రతకాలి. అది మన ధర్మం. కాదనలేం. ఈ నీతి సూత్రాలు మనం ఆచరణలో పెట్టాలని ఎవరు చెప్పారు? ఇవన్నీ వేదికలపై ఉపన్యాసాలివ్వడానికే కదండీ. నాకు తెలీక అడుగుతాను మీతో పని చేసేవాళ్లంతా మీలాగే ఉన్నారా? వెళ్లి చూడండి. రిటైరయ్యాక ఎవరెన్ని ఇళ్లు కట్టారో, ఎంతమంది కోట్లు సంపాదించారో మీకే తెలుస్తుంది" టీవీ సీరియల్‌లా విషయాన్ని సాగదీస్తూ పోతోంది అమ్మడు. తాళి కట్టినప్పటి నుండి మా ఆవిడను అమ్మడు అని పిలుస్తుంటాను నేను. ఇదివరకు అమ్మడు న్యాయంగానే మాట్లాడుతుండేది. ఎక్కువగా చదువుకోకపోయినా ఆమె మాటల్లో ఆవగింజంతైనా అబద్ధం చోటు చేసుకునేది కాదు. కానీ ఈ మధ్య మరి. ఇరుగుపొరుగు వాళ్ల సావాసమో లేక నాకొచ్చే చాలీచాలని పెన్షన్‌తో పడే బాధతో ఇలా ఆవేశంగా మాట్లాడడానికి ఆమెను ముందుకు నెడుతున్నాయి.

## మీ అడుగుజాడల్లో...

**-రావిపల్లి నారాయణరావు**




"ఇప్పుడేమైంది. ఎందుకీ నస?" వాలు కుర్చీలో కూర్చున్న నేను చదువుతున్న పేపర్ని మడిచి చిరాకుపడ్డాను.

నేను పేపర్ మడవడం చూసి మాట్లాడే పర్మిషన్ దొరికిందనుకుందో ఏమో నావైపుకాస్త ముందుకు జరిగింది అమ్మడు.


"అదికాదండీ. ఉద్యోగంలో ఉన్నన్నాళ్లూ రూల్స్‌కు వ్యతిరేకం అని ప్రయివేట్లు చెప్పేవారుకాదు మీరు. ఎలాగైతేనేం ఇద్దరాడపిల్లలకు పెళ్లిళ్లు చేసారు. కొడుకుని పెద్ద చదువులకు పంపించాలన్న కోరిక కోరికగానే మిగిలిపోయింది. మీరా రిటైరై ఇంట్లో కూర్చున్నారు. మరిప్పుడైనా వాడికి ఏదో ఒక దారి చూపించాలా వద్దా? వాడు కూడా ఇంట్లో కూర్చుంటే రోజులెట్లా గడుస్తాయి చెప్పండి" కుండ బద్దలు కొట్టినట్లు అడిగింది అమ్మడు.

"నువ్వంటున్నదేమిటే...నాకు తెలీక అడుగుతున్నా, వాడు కూడా ఇంట్లో కూర్చుని తింటున్నాడంటే నేను కూడా పనీపాటా లేకుండా కూచున్నాననే కదా నీ ఉద్దేశ్యం" అన్నాను నేను.



## నేనే మాట్లాడతాను

తెలుగు రాని తారలకు వేరే వాళ్లు డబ్బింగ్ చెప్పడం అనేది మామూలు విషయం అయిపోయింది. అయితే తను మాత్రం ఇకపై తెలుగులో స్వయంగా డబ్బింగ్ చెప్పాలని అనుకుంటోందిట ప్రియమణి. నటించిన వాళ్లే సొంతంగా డైలాగులు చెప్పినప్పుడు ఆ పాత్రకి న్యాయం చేకూరుతుందనేది ఎవరైనా అంటారు. అయితే మరి ప్రియమణి తెలుగు గొంతుని తెరపై మనం త్వరలోనే వింటాం కాబోలు!




"అయ్యో రామా! అలా నేనెందుకంటానండీ. వాడికేదో ఒక దారి చూపించండి అన్నాను. రిటైరయ్యాను కదా అని పొద్దస్తమానం పేపరు పట్టుకుని కూర్చుంటారు. ఆ పేపర్లో ఏముందండీ?"

"ఏం చేయమంటావ్ మరి, కుర్రాడి ఉద్యోగం కోసం రోడ్లు పట్టమంటావా? ఉద్యోగం సంపాదించడం మాటలతో పనా? కింద నుండి పైవరకు చేతులు తడపాలి. బ్రోకర్లు, ఏజెంట్లు, ఆపైన ప్లేస్‌మెంట్లు, ఎస్టాబ్లిష్‌మెంట్లు, అయినవాడికి కానివాడికి సలాములు కొట్టాలి."

"అదేమరి. అందరూ మీలాగే చేతులు ముడుచుకుని కూర్చుంటారా? సరే ఆ మాట పక్కన పెట్టండి. చెప్పడం మరిచాను. మన పట్టణ పొలిమేర్లలో ఒక కొత్త కంపెనీ పెట్టారు చూసారా? ఆ... మీరెందుకు చూస్తారు? చేతిలో పేపరుంటే చాలు, పెళ్లాం అక్కర్లేదు, పిల్లలూ అక్కర్లేదు."

" నన్నాడిపోసుకోవడమేనా? అసలు విషయం చెప్పేదేమైనా ఉందా?"

"అదేనండీ ఆ కస్తూరి..."

"కస్తూరా? ఎవరు?"

"మీ శిష్యురాలండీ. వైజాగ్‌లో ఉండగా మీ దగ్గరకు వస్తుండేది అప్పుడప్పుడు డౌట్స్ గురించి అడిగి తెలుసుకోవడానికి."

"అవును గుర్తుకొచ్చింది. వాళ్ల నాన్నగారు ఏదో కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉండేవారు ఆ రోజుల్లో..."

"అవును. నేనెలా మర్చిపోగలను. అతనేకదా వైజాగ్ నుంచి ఏజెన్సీ ప్రాంతానికి మిమ్మల్ని బదిలీ చేయించి పుణ్యం కట్టుకున్నాడు. అవునూ ఆయనకెందుకండీ మీమీద అంత కోపం?"

"ఇప్పుడది అవసరమా? సరే నువ్వంత ముచ్చటగా అడుగుతుంటే చెప్పక తప్పదుకదా. విను మరి. రెండు పుష్కరాల కిందట అంటే నా వయస్సు నాలుగు పదులు దాటినప్పుడు నా ఉద్యోగం హైస్కూల్ హెడ్మాస్టర్. ఆ టైమ్‌లో రిక్రూట్‌మెంట్ బోర్డువాళ్లు అక్కడక్కడ ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయడానికి కావాల్సిన అభ్యర్థుల కోసం ఒక కాంపిటీటివ్ ఎగ్జామ్ నిర్వహించారు. మా హైస్కూల్ ఒక పరీక్షా కేంద్రంగా ఎన్నుకోవడంతో నన్ను కూడా ఇన్విజిలేటర్‌గా నియమించడం జరిగింది. పరీక్ష జరిగే ముందురోజు నువ్వు ఇంట్లోలేవు. పనిమీద కన్నవారింటికెళ్లావు. ఆ రోజు ఉదయం పట్టుకున్న వాన రాత్రివరకు వదల్లేదు. కటిక చీకటి. టైము తొమ్మిది కాకపోయినా వాతావరణం అర్థరాత్రిని గుర్తు చేస్తోంది. కిరోసిన్ లాంతర్ని టేబుల్‌మీద పెట్టి నేను ఆ రోజు జరిగిన వీక్లీ టెస్టు పేపర్లను కరెక్ట్ చేస్తూ కూర్చున్నాను. వీధిలో కారు ఆగిన శబ్దం, ఆ వెంటనే తలుపు తట్టిన చప్పుడు వినబడ్డాయి. తలుపు తెరువగానే వాకిట్లో నిలబడివున్న కార్పొరేషన్ చైర్మన్ శ్రీపతి, అతని కూతురు కస్తూరి కనిపించారు.

"నమస్కారం మాస్టారూ... నా పేరు శ్రీపతి" అన్నాడతను.

"అయ్యో పరిచయాలెందుకు? మిమ్మల్ని నేను గుర్తు పట్టలేనా? లోపలకు రండి" ఆహ్వానించాను.

శ్రీపతి, కస్తూరి ఇద్దరూ లోపలికొచ్చి టేబుల్ పక్కనున్న కుర్చీలలో ఆశీనులయ్యారు. సంభాషణ ఎలా ప్రారంభించాలో ఎవరికీ తెలియక మా ముగ్గురి మధ్య కొన్ని క్షణాలు నిశ్శబ్దం రాజ్యమేలింది.

"చల్లకొచ్చి ముంత దాయడమెందుకు మాస్టారూ...నాకవతల చాలా పనులున్నాయి. మీతో రెండు ముక్కలు చెప్పిపోదామని అమ్మాయిని వెంటబెట్టుకుని వచ్చాను. రేపు జరగబోయే పరీక్షకు హాజరవుతోంది అమ్మాయి కస్తూరి. అన్ని సబ్జెక్టులు బాగా ఆన్సర్ చేయగల ధైర్యం అమ్మాయికుంది. ఒక్క మేథ్స్ తప్ప. ఆ విషయం మీకు తెలుసు. అమ్మాయి హాల్ టిక్కెట్ రాగానే చూసాను. సెంటర్ మీ హైస్కూల్‌లోనే. రూమ్ నెంబర్ తొమ్మిదిలో అమ్మాయి నెంబర్ పడింది. ఆ రూమ్‌కు ఇన్విజిలేటర్ మీరేనని

తెలుసుకోగలిగాను'' నవ్వాడు శ్రీపతి.

"మీరు ఎలా తెలుసుకున్నారని నేనడగను. ఎందుకంటే మీ పలుకుబడి అలాంటిది'' అన్నాను నేను.

"అది మీ అభిమానం. మీరు నాకు ఒక సహాయం చేయాలి.''

"నేనా? సహాయమా? నేనెలా మీకు ఉపయోగపడగలను?''

"భలేవారే. ఇన్విజిలేటర్ మీరు. అయినా మీరేమీ చేయనక్కర్లేదు. నా బావమరిది లేకపోతే నా సెక్రటరీ పరీక్ష హాలు పక్కనున్న కాంపౌండ్‌లో కూర్చుని స్లిప్పులు పంపుతారు. వాటిని అందుకుని అమ్మాయి ఆన్సర్ పేపర్లు తప్పులు లేకుండా రాస్తుంది''

"అంటే అమ్మాయి కాపీ చేస్తుందన్నమాట'' శ్రీపతి కళ్లల్లోకి చూసాను.

"బాగా చెప్పారు. మక్కికి మక్కి కాపీ చేస్తుంది. మీరు చూసి చూడ నట్లు ఉండిపోతారు.'' శ్రీపతి మాటలకు స్థాణువైపోయాను కొన్నిక్షణాలు.

"మాస్టారు ఏదో ఆలోచనలో పడ్డట్టున్నారు. మీరు ఎదురుచూస్తున్నదే మిటో గ్రహించలేని వాజమ్మను కాను నేను. ఆపాటి తెలివితేటలు ఉండబట్టే నాలుగుసార్లు కౌన్సిలర్‌గా, రెండుసార్లు కార్పొరేషన్ చైర్మన్‌గా గెలుపొం దాను. ప్రస్తుతానికి ఈ డబ్బు ఉంచండి'' పదివేలు నా టేబుల్ మీద పెట్టాడు శ్రీపతి. నేను ఆ డబ్బు ముట్టుకోలేదు.

"మాస్టారు తక్కువనుకుంటున్నారేమో... ఇది ప్రస్తుతానికి అడ్వాన్సు. తీసుకోండి. మరో పదివేలు పంపగలను. డబ్బు తీసుకుంటున్నందుకు మీరు భయపడాల్సిన పనిలేదు. మీ వెనుక నేనున్నాను'' చెప్పాడు శ్రీపతి.

"నేను భయపడడం మాట పక్కన పెట్టండి. అభ్యర్థుల సెలక్షన్ మెరిట్ మీద ఆధారపడి ఉంటుంది. కాపీ కొట్టి పాసు కావడానికి అమ్మాయిని మీరు ప్రోత్సహిస్తున్నారు. అది మంచి పని కాదు. అంతేకాదు, కష్టపడి చదివి పాసు కావడానికి అవకాశం ఉన్న మరో అభ్యర్థి అదృష్టాన్ని చెడగొట్టినవాళ్ల మవుతాం. శ్రీపతిగారూ! మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు. క్షమిం చండి. మీ అమ్మాయికి నేనేవిధమైన సహాయం చేయలేను. పరీక్ష హాల్లో కాపియింగ్ అనుమతించను'' చెప్పాను నేను.

"మాస్టారూ! అమ్మాయికి తొందర్లో పెళ్లి చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నాను. అందుకు పరీక్షల్లో సెలెక్టవడం ఒక ప్లస్ పాయింట్‌గా ఉంటుంది. మీరు నెగిటివ్‌గా చెప్పరని ఎంతో ఆశతో వచ్చాను. మాస్టారూ... మీరు నాకు సహాయం చేయండి, నా సహాయం పొందండి'' ప్రాధేయపడ్డాడు శ్రీపతి.

"ఫోర్స్ చేయవద్దు శ్రీపతిగారూ. ఇంతకంటే నేనేమీ చెప్పలేను.''

"అంతేనంటారా మాస్టారూ... అలాగే కానివ్వండి. ఈ ఊర్లో మీరు ఎన్నా ళ్లుంటారో చూస్తాను. మీ ప్రిన్సిపుల్స్ పట్టుకుని ఏం సాధిస్తారో అదీ చూస్తాను. కస్తూరీ పద... నువ్వు వద్దన్నా వచ్చినందుకు తగిన శాస్తి జరి గింది'' టేబుల్ మీద పెట్టిన నోట్లకట్ట ఒక చేత్తోను, కస్తూరి రెక్క మరో చేత్తో పుచ్చుకుని విసురుగా బయటకు వెళ్లాడు శ్రీపతి.

"కథ విన్నావుగా. ఆ తరువాత కొద్దిరోజులకే నన్ను ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ చేయడం, అక్కడ కొన్ని సంవత్సరాలు పని చేసాక తిరిగి రావడం మొదలైన విషయాలు నీకు తెలిసినవే'' చెప్పాను నేను.

"కాపీ కొట్టడానికి వీల్లేదని చెప్పినందుకు అంత పెద్ద పనిష్మెంటా?'' ఆశ్చర్యంగా నోరు వెళ్లబెట్టింది అమ్మడు.

"అది సరే... ఈ విషయం పాతికేళ్ల తరువాత నీకెలా గుర్తుకొచ్చింది? ఎవరైనా ప్రస్తావించారా?''

"అయ్యో చెప్పడం మరిచాను. కస్తూరి గురించి చెప్పాలనే మీముం దుకు వచ్చి కూర్చున్నాను. మీరు ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లిపోయారు. నేను నిన్న వినాయకుడి గుడికెళ్లాను. అక్కడ కనిపించింది కస్తూరి. చాలా కాలమైంది కదా ఆమెను నేను గుర్తు పట్టలేదు. ఆమే నా దగ్గరకొచ్చి 'ఆంటీ! బాగు న్నారా?' అని పలకరించింది. పాత సంగతులు చెప్పింది. ఊరి చివర ఏదో కంపెనీ పెట్టారని చెప్పానే ఆ కంపెనీ ఎమ్‌డిగా పని చేస్తోందిట కస్తూరి ఎంత ఎత్తుకు ఎదిగిపోయిందో. ఆ కంపెనీలో ఎన్నో ఖాళీలు ఉన్నాయనీ, కస్తూరి చెవిలో ఒక్క మాట వేస్తే ఇట్టే ఉద్యోగం దొరికిపోతుందని మన బాబిగాడు చెప్పాడు. మీరు బాబిగాడ్ని తీసుకుని ఒకసారి కస్తూరి దగ్గరకెళ్లి రాకూడదటండీ'' సలహా ఇచ్చింది అమ్మడు.

"ఏమిటి నువ్వు చెబుతున్నది... నేను కస్తూరి దగ్గరకు వెళ్లడమా? అదీ రికమండేషన్ కోసం. అటువంటి పని నేనెప్పుడైనా చేసానా? ఇప్పుడు నేను చెప్పిన కథ పెడచెవిన పెట్టావా?'' అడిగాను నేను.

"అయ్యో రామా... ఊ అంటే ముక్కుమీద ఉంటుంది కోపం. రోజులు మారిపోయాయి. రికమండేషన్లు లేనిదే ఇప్పుడు ఎవరికీ ఉద్యోగం దొర కదు. అందరూ నడిచిన బాటలో మనం కూడా నడిస్తే తప్పేమిటండీ? బాబాగాడి వయసు ముదిరిపోతోంది. తరువాత వాడు మరే ఉద్యోగానికి


## సిగరెట్లతో కొలత

గ్రీసులో ఒక పల్లెనుంచి ఇంకొక పల్లెకి మధ్య దూరాన్ని కి.మీ.లలో కాని, మైళ్ళల్లోకాని కొలవరట. 'ఇన్ని సిగరెట్లు కాల్చినంత దూరం' అంటా రుట!

## విషాదాంతమైన వివాహం

36 ఏళ్ళ కిమ్ జోన్స్ట్రామ్ తన పెళ్ళి 'మై బిగ్ ఫేట్ గ్రీక్ వెడ్డింగ్' సిని మాలో మాదిరి అంగరంగవైభవంగా జరగాలని కలలుకంది. ఆమె పనిచేసే స్కూలు వాళ్ళు ఆమెకు అతి చక్కని వెడ్డింగు గౌనుని ప్రెజెంటు చేస్తే దాన్ని వేసుకుని నీలం, తెలుపు పూలని తలలో తురుముకుని నేవీ నుంచి రిటైరయి వడ్రంగి పనిచేసుకుంటున్న 43 ఏళ్ళ టెడ్డీ ఎఫ్కార్ ఫైడ్‌తో ఆమె కోరుకున్నంత అట్టహాసంగానూ పెళ్ళి చేసుకుంది. మూడేళ్ళుగా వాళ్ళు ప్రేమించుకుంటూ చివరికి పెళ్ళి చేసుకున్నామన్న పరమానందంలో అతని చెయ్యి పట్టుకుని ఆ సినిమాలోని 'లవ్ మీ' అనే పాటని పాడుతూ నృత్యం చేస్తోందిట. తన చేతుల్లో పెళ్ళికూతురు ఎందుకు వాలిపోయిందో అతనికి అర్థం కాలేదు ముందు. తీరాచూస్తే ఆమెకు హఠాత్తుగా హార్ట్ అటాక్ వచ్చిందని తెల్సింది. పాపం, వైద్యసహాయం అందినా ఆమెనెవరూ బ్రతికించలేకపోయారు.

-విమలారామం



పనికిరాడు. నేనెప్పుడూ మిమ్మల్ని ఏదీ కోరలేదు. ఈ ఒక్క విషయంలో నా మాట వినండి'' ప్రాధేయపడింది అమ్మడు.

బాగా ఆలోచించాను. అమ్మడు చెప్పినదాంట్లో అర్థం ఉందనిపించింది. వెళ్లడం ఎవరో పరిచయం లేని వ్యక్తి దగ్గరకు కాదు. లంచం ఆశ చూపించడంలేదు. ఊరికనే కలుసుకునే ఉద్దేశ్యంతోనో, లేకపోతే అభినందించి రావాలన్న సదుద్దేశ్యంతోనో కస్తూరిని కలుసుకోవచ్చుకదా. మూడేళ్లక్రితం ఆమెనొకసారి కలుసుకోవడం తటస్థించింది. కాకతాళీయంగా ఇద్దరం ఒక హోటల్లో కలుసుకున్నాం. టిఫిన్ చేసాక బిల్లు చెల్లించడానికి కౌంటర్ దగ్గరకు వెళ్లి చిల్లర నోట్ల కోసం జేబులో వెదుకుతూ ఉంటే వెనుక నిలబడివున్న కస్తూరి తన బిల్లుతోపాటు నా బిల్లు కూడా పే చేసేసింది. నేను ఆశ్చర్యంగా వెనక్కు తిరిగి చూసాను. కస్తూరి బాగా ఎదిగింది. పొడవుకు తగ్గ అందం ఆమెకు భగవంతుడు ఇచ్చిన వరం. గతంలో ఒక రాత్రి తండ్రితో నా దగ్గరకు వచ్చి రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలో కాపీ కొట్టడానికి అనుమతి కోరడం ఆమెకు సుతరామూ ఇష్టంలేదని హోటల్ నుండి బయటకు వెళ్తున్నప్పుడు కస్తూరి చెప్పింది. ఆమె మనోభావాలను నేను అర్థం చేసుకున్నాను. మంచి అమ్మాయికి మంచి ఉద్యోగం లభించింది. ఎమ్‌డిగా ఉన్న కస్తూరిని అభినందించి రావడంలో తప్పులేదనిపించింది. ఆలోచించి చెప్పాను.

"అమ్మడూ! నీ సలహా అమోఘం. రేపు ఉదయం పదిగంటలకు నేను, బాబిగాడు కస్తూరిని కలుసుకోవడం ఖాయం''

***

"చూడండి అక్రమాలకు పాల్పడిన వారు లేరంటున్నారు, స్వార్థానికే మొదటి స్థానం అని చెబుతున్నారు. మీరు చెప్పింది నిజమో కాదో నాకనవసరం. మీకు ఒక విషయం నేను చెప్పాలి. ముక్కు సూటిగా పోయే తత్వం నాది'' డిసిప్లిన్ గురించి ఎన్నో విషయాలు చెప్పుకుపోతోంది కస్తూరి.

ఛాంబర్స్‌లో ఆమె ఎదుట కూర్చున్న ఇద్దరు పెద్ద మనుష్యులు ఆమె మాటలను పెడచెవిన పెట్టలేదు. బాగా అర్థం చేసుకున్నట్లు వారి ముఖ కవళికలు తెలుపుతున్నాయి. ఆ ఇద్దరు మనుష్యులకు కస్తూరికి మధ్య గడిచిన అయిదు నిముషాల్లో జరిగిన సంభాషణ విన్న నాకు అర్థమైంది కస్తూరి మనస్తత్వం. డబ్బుకు ఆశపడి అన్యాయానికి పాల్పడే గుణం కాదు ఆమెది.

"రూల్స్‌ను అతిక్రమించి మీ పిల్లలకు ఈ కంపెనీలో ఉద్యోగాలు ఇవ్వలేను. ఒక వారం రోజుల్లో రిటెన్ టెస్టు పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మీ పిల్లలచేత దరఖాస్తులు పెట్టించండి. పరీక్షలో ఉత్తీర్ణులైతే తప్పక ఉద్యోగం వస్తుంది. అనుమానించాల్సిన అవసరంలేదు. దయచేసి నాపై వత్తిడి తీసుకురావద్దని మనవి. ఇక మీరు సెలవు తీసుకోవచ్చు'' ఛాంబర్స్‌లో తన ఎదుట కూర్చున్న పెద్దమనుషులకు చెప్పింది కస్తూరి.

ఆ పెద్దమనుషులు నోళ్లు విప్పలేదు. స్ప్రింగ్ డోర్స్ తెరుచుకుని బయటకు నడిచారు.

"మాస్టారూ! మిమ్మల్ని ఎక్కువేపు వెయిట్ చేయించాను. క్షమించండి. ఇలాగే ఉద్యోగాల కోసం వస్తుంటారు. డబ్బు ఆశ చూపిస్తారు. పెద్దవాళ్ల పలుకుబడిని ఉపయోగించుకుని ఫోర్స్ చేస్తారు. కానీ నేను రూల్స్‌ను అతిక్రమించలేను. నేను మీ శిష్యురాలను మేష్టారూ. మీ నిజాయితీని నేను కళ్లారా చూసాను. మీ పద్ధతి నాకు నచ్చింది. ఆ ప్రభావం నామీద పని చేసింది. ఆ రోజు రాత్రి మీ ఇంటికి వచ్చిన తరువాత పరీక్షకు కూర్చోకూడదనుకున్నాను. బాగా చదువుకోవాలనుకున్నాను. పట్టుదలతో చదివాను. మూడు డిగ్రీలు అందుకున్నాను'' సంతోషంగా చెబుతూ నా కళ్లల్లోకి చూసింది కస్తూరి.

"చాలా సంతోషం కస్తూరి. అయామ్ ప్రౌడాఫ్ యూ. చాలా టైమయింది. నీ అమూల్యమైన కాలాన్ని వృథా చేయడం నాకిష్టంలేదు. వెళ్లొస్తాను. ఆల్ ది బెస్ట్'' కుర్చీ నుండి లేచి నిలబడ్డాను.

"అదేమిటి మాస్టారూ! వచ్చిన పని చెప్పకుండా వెళ్లిపోతున్నారు'' ఆమె లేచి నిల్చుంది.

"ఏనం లేదమ్మా. ఊరికనే నిన్ను చూసి పోదామని వచ్చాను. చూసాను కదా. మళ్లీ తీరికగా ఎప్పుడైనా వస్తాను.''

"నమస్కారం మాస్టారూ'' రెండు చేతులు జోడించి నమస్కరించింది కస్తూరి. ఆమె నా చేతిలో ఉంచిన రెండు ఆపిల్స్ పుచ్చుకుని ఛాంబర్స్ నుండి బయటకు వచ్చాను. కొడుకు ఉద్యోగం గురించి కస్తూరి ఏమంది? అని ఇంటికెళ్లగానే అమ్మడు వేసే ప్రశ్నకు ఏమి సమాధానం చెప్పాలో నాకు వెంటనే తట్టలేదు. ఆలోచిస్తూ ఇంటి ముఖం పట్టాను నేను.

★



## అందుకే ఒప్పుకున్నాను!

యాభయ్యేళ్లు పైబడిన వయసుగల పాత్రలో నటించబోతోంది ఇంకా నలభైల్లోకి కూడా రాని ఊర్మిళ. పాతికేళ్ల క్రితం వచ్చిన 'కర్జ్' సినిమా రీమేక్‌లో ఊర్మిళ నటిస్తోంది. సిమీ గరేవాల్ ధరించిన పాత్రని కొత్త చిత్రంలో ఊర్మిళ చేత చేయిస్తున్నాడు దర్శకుడు సతీష్ కౌశిక్. పేరుకి యాభై ఏళ్లు పైబడిన పాత్రే అయినా గ్లామరస్ గెటప్‌లో వుంటుంది కనుకనే నేను ఒప్పుకున్నాను అంటోంది ఊర్మిళ. చూద్దాం వయసు మళ్లిన పాత్రలో ఊర్మిళ ఎలా వుంటుందో?

